తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
6 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 34
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# నేడు తెలంగాణ,ఏపీ సీఎంల భేటీ






- ఇరు రాష్ట్రాల సీఎంలు తొలిసారి భేటీ
- ప్రగతి భవన్ లో అధికారుల ఏర్పాట్లు పూర్తి
- విభజన సమస్యలపై చర్చించే అవకాశం
- షెడ్యూలు 9, షెడ్యూలు 10 సంస్థల విభజనపై చర్చ!
- విద్యుత్తు సంస్థలకు బకాయిలపైనా చర్చలు

తరంగాలు–హైదరాబాద్,

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశానికి సమయం దగ్గర పడుతోంది.. ఇప్పటికే ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. మరోవైపు.. హస్తిన పర్యటన ముగించి.. హైదరాబాద్‌లో అడుగుపెట్టనున్నారు ఏపీ సీఎం చంద్రబాబు.. ఇక, నేడు ప్రజా భవన్ వేదికగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు.. ఈ నెల ఆరో -మిగతా 2 లో



## తెలంగాణ సిఇవోగా సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్,

తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)గా సుదర్శన్‌రెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. ఈ మేరకు శుక్రవారం ఈసీ ఉత్తర్వులు వెలువరించింది. ప్రస్తుత సీఈవో వికాస్‌రాజ్‌ను ఈసీ రిలీవ్ చేసింది. నూతన సీఈవోగా నియమితులైన సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం జీఏడీ ముఖ్యకార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం జీఏడీ సర్వీసెస్‌లో సుదర్శన్ రెడ్డి విధులు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే.



## జగన్ పాలనలో సరిదిద్దలేనంత నష్టం

- ఎపి పునర్నిర్మానమే తన ముందున్న లక్ష్యం
- మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు

తరంగాలు–న్యూఢిల్లీ,

ఐదేళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండ్రోజుల దిల్లీ పర్యటన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనతో సరిదిద్దలేనంత నష్టం జరిగిందన్నారు. 'దక్షిణాదిలో ఏ రాష్ట్రానికీ లేని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి. నదుల అనుసంధానంతో అద్భుతాలు సాధించవచ్చు. గోదావరి నుంచే మొత్తం దక్షిణాది రాష్ట్రాలకు నీరు ఇవ్వొచ్చు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులూ ఆశించలేదు.

-మిగతా 2 లో




## 37.5 కోట్ల భారతీయ కస్టమర్ల డాటా హ్యాక్

దేటా ఉల్లంఘన ఆరోపణలపై దర్యాప్తు చేస్తామన్న ఎయిర్‌టెల్

న్యూఢిల్లీ,
భారతదేశంలోని టాప్ టెలికాం కంపెనీల్లో ఒకటిగా పరిగణించబడుతున్న ఎయిర్‌టెల్ ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. ఇటీవల రీఛార్జ్ ప్లాన్ లను పెంచిన సంగతి తెలసిందే. కానీ ప్రస్తుతం కంపెనీకి చెందిన 37 కోట్ల మందికి పైగా వినియోగదారుల డేటాను తాను దొంగిలించానని ఓ హ్యాకర్ పేర్కొన్నాడు.

-మిగతా 2 లో



## నగరంలో ఇక బోనాల సందడి

- ఆదివారం గోల్కొండ బోనాలతో షురూ

హైదరాబాద్, ఆషాడ మాసం వచ్చిందంటే చాలు భాగ్యనగరంలో బోనాల సందడి మొదలవుతుంది. అమ్మ బైలెల్లినాదే అంటూ అమ్మవారికి భక్తులు చీర, సారెలు, నైవేద్యాలతో బోనాలు సమర్పిస్తుంటారు. ప్రతీ ఏడాది లాగే ఈ సారి -మిగతా 2 లో

## ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్



- పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తరంగాలు–హైదరాబాద్,

నగరం నుంచి పెద్దఎత్తున విదేశాలకు ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఇండియన్ ఫార్మాస్యుటికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఫార్మా క్లస్టర్లను ఓఆర్ఆర్ వెలుపల ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ రంగంలో కొత్త విధానాలు తీసుకువస్తామని తెలిపారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని -మిగతా 2 లో

## రేవంత్ సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం

- బీఆర్ఎస్ ను బలహీనపరుస్తున్న కాంగ్రెస్
- డైలమాలో పడ్డ బీఆర్ఎస్ పార్టీ క్యాడర్
- ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరికతో విస్మయం



తరంగాలు–హైదరాబాద్,

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలనాటికి ఎమ్మెల్యేల బలం పెంచుకునేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా పథకాలు రచిస్తోంది. అందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ బీఆర్ఎస్ ను మానసికంగా బలహీనంగా మార్చేస్తోంది. కనీసం ఆ పార్టీ నుంచి ఎవరెవరు కాంగ్రెస్ లో చేరుతున్నారో కూడా తెలియనీయకుండా..లీకులకు బ్రేకులు వేసి మరీ చేర్చుకుంటోంది. సొంత పార్టీ నేతలే ఒకరిని ఒకరు అనుమానాస్పదంగా చూసుకునే పరిస్థితి ఏర్పడింది బీఆర్ఎస్ కు. అసలేం జరుగుతోందో తెలియని డైలమాలో ఉంది ఆ పార్టీ క్యాడర్ మొత్తం. -మిగతా 2 లో




## మలేషియా ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్

-40 మంది ప్రయాణికులకు తీవ్ర అస్వస్థత

కౌలాలంపూర్,
ప్రపంచంలో నిత్యం బిజీగా ఉండే ఎయిర్‌పోర్టుల్లో మలేషియాలోని కౌలాలంపూర్ ఒకటి. అయితే ఆ విమానాశ్రయంలో గ్యాస్ లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. -మిగతా 2 లో



## బర్రెలక్క అరెస్ట్

- నిరుద్యోగుల ఆందోళనలో పాల్గొన్న బర్రెలక్క
- అరెస్ట్ చేసి ఠాణాకు తరలించిన పోలీసులు

తరంగాలు–హైదరాబాద్,

హైదరాబాద్ నాంపల్లిలోని టీజీపీఎస్ సీ కార్యాలయం దగ్గర నిరుద్యోగుల ఆందోళనలో బర్రెలక్క కూడా పాల్గొని నిరసన తెలిపింది. నిరుద్యోగుల ఆందోళనలో వారితో పాటు గొంతు కలిపింది.

-మిగతా 2 లో

# నగరంలో ఇక బోనాల సందడి

(మొదటి తరువాయి)

కూడా హైదరాబాద్‌లో బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో బోనాల జాతర షురూ అవుతుంది. ఈనెల 7వ తేదీ ఆదివారం నుంచి గోల్కొండ ఖిల్లా నుంచి జాతర ప్రారంభంకానుంది. ఇప్పటికే బోనాల పండుగ కోసం పెద్ద ఎత్తున సర్కార్ ఏర్పాట్లు చేసింది. గోల్కొండ నుండే రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ మొదలవుతుంది. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రేపు ఒక్కరోజే సమయం ఉండడంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు? పూర్తి అయ్యాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని శాఖల సమీక్షతో భారీ ఏర్పాట్లు జరిగాయి. గోల్కొండ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ మహాకాళి బోనాలను నిర్వహించడం జరుగుతుంది. ఆషాఢ మాసం చివరి రోజున తిరిగి గోల్కొండ కోటలో చివరి బోనంతో పూజలు చేసి ఉత్సవాలను ముగింపు పలుకుతారు.

# జగన్ పాలనలో సరిదిద్దలేనంత నష్టం

(మొదటి తరువాయి)

వాజ్‌పేయి ప్రభుత్వంలోనూ పదవులు ఆశించలేదు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని వాజ్‌పేయి కోరినా అంగీకరించలేదు. ఎన్డీయే ఉన్నందున అప్పుడు స్పీకర్ పదవి తీసుకున్నాం. ఇప్పుడు కూడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నాం. జగన్ పాలనతో అమరావతిపై జనాకర్షణ కొంత తగ్గింది. రాజధానికి పూర్వ వైభవం తేవడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అక్కడ 135 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకానున్నాయి. రాజధానికి అవసరమైన మౌలిక వసతులన్నీ కల్పిస్తున్నాం. అమరావతిలో ఐకానిక్ బిల్డింగ్ సహా అన్నీ పూర్తి చేస్తాం. తొలుత నిర్మాణంలో ఉన్నవాటికి ప్రాధాన్యత ఇస్తాం. రాష్ట్రంలో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేస్తాం. నైపుణ్య గణనకు త్వరలో మార్గదర్శకాలు విడుదల చేస్తాం. మానవ వనరులే పెట్టుబడిగా సంపద సృష్టిస్తాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో ఉపాధి కల్పిస్తాం. పీపీపీ నమూనా స్థానంలో పీ–4 విధానం తెస్తాం. దావోస్ పెట్టుబడుల సదస్సుకు తప్పకుండా హాజరవుతా. మళ్లీ జగన్ వస్తే ఎలా అని అన్ని వర్గాలూ అడుగుతున్నాయి. డెవిల్‌ను నియంత్రించాం.. ఇకపై ఎవరీ ఇబ్బంది ఉండదు' అని చంద్రబాబు తెలిపారు.

## 37.5 కోట్ల భారతీయ కస్టమర్ల డాటా హ్యాక్

(మొదటి తరువాయి)

కస్టమర్ల వ్యక్తిగత వివరాలను ప్రముఖ హ్యాకింగ్ ఫోరమ్‌లో విక్రయానికి ఉంచుతున్నట్లు ఓ హ్యాకర్ తాజాగా ప్రకటించాడు. దీంతో ఒక్కసారిగా వినియోగదారులు కంగారు పడ్డారు. ఇది భారతదేశంలో ఆందోళన కలిగించే అంశంగా మారింది. తాజాగా ఈ ప్రకటనపై ఎయిర్‌టెల్ స్పందించింది.ఎయిర్‌టెల్ ఇండియా డేటా ఉల్లంఘన ఆరోపణలపై స్పందిస్తూ.. తాము క్షుణ్ణంగా దర్యాప్తు చేశామని, ఎయిర్‌టెల్ సిస్టమ్‌ల నుంచి ఎటువంటి ఉల్లంఘన జరగలేదని నిర్ధారిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. డార్క్ వెబ్ ఇన్‌ఫార్మర్ ద్వారా వెలువడిన తప్పుడు డేటా ఉల్లంఘనగా దీన్ని అభివర్ణించింది. దీంతో ఎయిర్ టెల్ యూజర్లు ఊపిరిపీల్చుకుంటున్నారు. అయితే అంతకు ముందు డార్క్ వెబ్‌లో ఓ పోస్ట్ ప్రకారం, ' అనే మారుపేరుతో హ్యాకర్ 37.5 కోట్ల మంది ఎయిర్‌టెల్ ఇండియా కస్టమర్ల మొబైల్ నంబర్, పుట్టిన తేదీ, తండ్రి పేరు, ఆధార్ ఐడీ, ఇమెయిల్ ఐడీ, ఇతర వివరాలతో కూడిన డేటాబేస్‌ను విక్రయానికి ప్రయత్నించాడు. క్రిప్టోకరెన్సీలో చెల్లించాల్సిన దీనికి 41 లక్షల రేటు పెట్టాడు. దీంతో కస్టమర్లు కంగారు పడ్డారు. స్పందించిన టెలికాం కంపెనీ తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నాడని..ప్రకటించింది.

# బర్రెలక్క అరెస్ట్



(మొదటి తరువాయి)

గ్రూప్ 2,3 పోస్టులను పెంచాలని, డిసెంబరులో పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తూ టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి నిరుద్యోగులు పిలుపునిచ్చారు. డీఎస్సీని అక్టోబర్‌కు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్ సీ దగ్గర నిరుద్యోగులకు మద్దతుగా ఆందోళనకు దిగిన బర్రెలక్క(శిరీష)ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను పీఎస్ కు తరలించారు. పోలీసులు వాహనంలో తీసుకెళ్తుంటే.. సీఎం రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నిరుద్యోగుల తరపున పోరాడుతుంటే తనను అరెస్ట్ చేయడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పశువుల కాపరి అయిన(బీకామ్ గ్రాడ్యుయేట్) బర్రెలక్క ఫేమస్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు, ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసి ఓటమి పాలయ్యారు.

# నేడు తెలంగాణ, ఏపీ సీఎంల భేటీ

(మొదటి తరువాయి)

తేదీన భేటీ అవుదామనే ప్రతిపాదనను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముందుంచారు ఏపీ సీఎం.. దానికి అంగీకరించారు తెలంగాణ ముఖ్యమంత్రి.. అయితే, ఈ భేటీలో ఏ అంశాలపై చర్చ సాగనుంది అనేది ఆసక్తికరంగా మారింది.. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన బకాయిలు ఏమున్నాయనే కోణంలో ఏపీ ప్రభుత్వం సమాచారాన్ని సేకరిస్తున్నట్టు తెలుస్తోంది.. షెడ్యూల్ 9,10 పరిధిలోని సంస్థల విభజన.. ఆస్తుల పంపకాల వంటివి ఇంకా తేలాల్సి ఉంది. ఆర్టీసీ ఆస్తుల విభజన జరగకపోవడం కీలకమైన వ్యవహారంగా ఉంది. అలాగే ట్రాన్సుకో, ఉన్నత విద్యా మండలి, పట్టాభివృద్ధి శాఖ పరిధిలోని ఏపీ హౌసింగ్ బోర్డు నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావాల్సి ఉంది. ఈ అంశాలపై ప్రధానంగా ఫోకస్ పెట్టనున్నట్టు సమాచారం.. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న క్రమంలో తెలంగాణ నుంచి రావాల్సిన నిధుల్లో కొంత మొత్తం వచ్చినా.. ఏపీకి కాస్తో కూస్తో ఆర్థిక ఊరట ఉంటుందనేది ప్రభుత్వ పెద్దల భావనగా ఉందట%ా% దీంతో పాటు.. రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి వివాదాలు.. నదీ జలాల వాటాల గొడవలు.. డిస్కంలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల గొడవ వంటివి కూడా సీఎంల భేటీలో ప్రస్తావనకు తెచ్చేలా ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, ఇప్పటికీ కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అక్కడి వారు ఇక్కడ.. ఇక్కడి వారు అక్కడ అనే రీతిలో పని చేస్తున్నారు. ఏపీకి అలాట్ చేసిన వారు కూడా తెలంగాణలో పని చేస్తున్న పరిస్థితి. అలాంటి వారి విషయంలో ఏం చేయాలనే దానిపై క్లారిటీకి రావాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇక ఏపీ నుంచి తమను రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగుల కోరుతున్నారు. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నారు. సచివాలయం, హెచ్వోడీలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని కోరుతోన్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. సీనియార్టీ కోల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని తెలంగాణ ఉద్యోగులు అంటున్నారు. విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగుల ఆవేదన చెందుతున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని రెండు రాష్ట్రాల సీఎంలను అభ్యర్థిస్తున్నారు ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. ఈ విషయం మీద సీఎంల భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఇక అన్నింటికంటే ముఖ్యం.. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రతి అంశంలోనూ గొడవలు పడుతూ ఉంటే.. కేంద్రం జోక్యం అనివార్యమవుతుంది. దీంతో పరిస్థితి మరింత జఠిలం కావడం తప్ప.. సమస్య సులువుగా పరిష్కారం కాదనేది ప్రభుత్వ పెద్దల ఆలోచన. దీంతో ముందుగా ఈజీగా సాల్వ్ అయ్యే పరిష్కారాలేంటో చూసుకుని.. వీలైనంత త్వరగా మెజార్టీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తుందట.. అయితే, ఈ భేటీలో రెండు రాష్ట్రాల సీఎంలతో పాటు.. ఇంకా ఎవరెవరు పాల్గొంటారు.. అజెండా ఏంటి అనేదానిపై మాత్రం మరింత క్లారిటీ రావాల్సి ఉంది.

# ఫార్మా రంగానికి కేంద్రంగా హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.– హైటెక్స్ లో ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీదర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఫార్మా రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ విదేశాలకు హైదరాబాద్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పెట్టుబడిదారులకు అన్ని రకాల సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. టెక్నాలజీ అభివృద్ధిలో ఏఐ ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. 73వ ఫార్మా కాంగ్రెస్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అంశాలు మాట్లాడారు. దేశంలో 35 శాతం ఫార్మా ఉత్పత్తులు తెలంగాణ నుంచే ఉన్నాయని అది రాష్ట్రానికి గర్వకారణమని భట్టి అన్నారు. ప్రతి ఏటా 50వేల కోట్ల విలువైన మెడిసిన్ ఎగుమతి చేస్తున్నాం అన్నారు. కోవిడ్ వంటి మహమ్మారి సమయంలో అసమానమైన చురుకుదనం ప్రదర్శించి, అవిశ్రాంతంగా శ్రమించారని ఫార్మసిస్టుల సేవలను ఆయన కొనియాడారు. ఫార్మా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుంది అన్నారు. హైదరాబాద్ బిర్యానీకి ప్రసిద్ధి, ఇప్పుడు బిర్యానీతోపాటు బయో ఫార్మా ఉత్పత్తులకు ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అందుబాటులో తీసుకొస్తే దృఢమైన ప్రపంచాన్ని నిర్మించగలమన్నారు. బౌల్ అఫ్ ఫార్మ గా హైదరాబాద్ స్థిరపడిందన్నారు. సుగంధ ద్రవ్యాలను సరఫరా చేసే స్థాయి నుంచి మానవ జీవితాలను కాపాడే మందుల సరఫరా దశకు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఫార్మా రంగంలో అనేక ఆవిష్కరణలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది అన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ కేంద్రంగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశ, విదేశాలకు ఇక్కడి నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కృత్రిమ మేధ (ఏఐ) ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఏఐను అందిపుచ్చుకోవడానికి తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.వైఎస్ఆర్ హయాంలో ఓఆర్ఆర్ నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దాంతో హైదరాబాద్‌కు ఎన్నో ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణం కూడా చేపట్టాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సామాజిక బాధ్యతలో భాగంగా తోడ్పాటు అందించాలని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు.

# రేవంత్ సర్కార్ వ్యూహాత్మక నిర్ణయం

(మొదటి తరువాయి)

ఇలాంటి పరిస్థితిలో బీఆర్?ఎస్?కు మరో భారీ దెబ్బ తగిలింది. గురువారం అర్ధరాత్రి ఆ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు ఒకేసారి కాంగ్రెస్‌లో చేరడం సంచలనం రేపింది. ఎక్కడా కూడా హడావుడి లేకుండా, ఎలాంటి ముందస్తు ఊహాగానాలకు తావివ్వకుండా ఎమ్మెల్సీల చేరిక జరిగింది. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకొన్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్?తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాసు మున్షీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలు ఉన్నారు. ఇకపై కంటిన్యూగా జాయినింగ్స్ ఉంటాయని టీపీసీసీకి చెందిన నేతలు చెబుతున్నారు.. తమ టార్గెట్ 25 మంది ఎమ్మెల్యేలని, ఇప్పటికే ఆరుగురు చేరగా, త్వరలో మిగతా వారంతా చేరుతారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలతో కలుపుకుంటే ప్రస్తుతం అధికార పార్టీ సభ్యుల సంఖ్య 71కి చేరుకుంది. కాగా తెలంగాణ శాసన మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40. ప్రస్తుతం 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు ఆరుగురు మాత్రమే సభ్యులు న్నారు. తాజాగా ఆరుగురు సభ్యులు చేరడంతో వారి బలం 12కు చేరింది. వామపక్ష ఎమ్మెల్సీ మద్దతుతో కలిపితే 13కు చేరుతుంది. కాంగ్రెస్ పార్టీకి మరో ఐదారు సీట్లు ఉంటే మండలిలో కూడా మెజారిటీ దక్కుతుంది. ప్రస్తుతం తెలంగాణ మండలిలో బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు. కీలక బిల్లులను నెగ్గించుకునే రేవంత్ ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా ముందుకు సాగే వీలుంటుంది. బీఆర్?ఎస్? ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, భాను ప్రసాద్, దండె విఠల్, ఎం.ఎస్ ప్రభాకర్, యెగ్గె మల్లేశం, బుగ్గారపు దయానంద్ పార్టీ మారారు. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఓ హోటల్ సమావేశమైన వారు రాత్రి 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి హస్తిన పర్యటన ముగించుకుని ఇంటికి చేరుకోగానే వారు పార్టీలో చేరారు. సీఎం ఢిల్లీ నుంచి వచ్చిన నిమిషాల్లోనే చేరికల కార్యక్రమం చకచకా పూర్తవడం గమనార్హం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరబోతున్నారని గత కొన్ని రోజుల నుంచి పొలిటికల్ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఫలానా ఎమ్మెల్యే కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారంటూ మీడియా సర్కిళ్లలోనూ డిస్కషన్స్ జరుగుతూనే ఉన్నాయి. కానీ పార్టీ తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలతో ఎవరు, ఎప్పుడు పార్టీ చేంజ్ అవుతున్నారనే విష యం ఇటు పబ్లిక్‌తో పాటు పార్టీ నేతలకూ తెలియ దం లేదు. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు ప్రతిపక్ష పార్టీలకు చిక్కకుండా అమలవుతున్నాయని కాం గ్రెస్ పార్టీ నేతలు సంతోష పడుతున్నారు.

# మలేషియా ఎయిర్‌పోర్టులో గ్యాస్ లీక్

(మొదటి తరువాయి)

అంతేకాదు దాదాపు 40 మంది వరకు ప్రయాణికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అసలేం జరిగింది? ప్రతీ నిమిషం అలర్ట్‌గా ఈ ఎయిర్‌పోర్టులో గ్యాస్ ఎలా లీకైంది? అధికారుల లోపమా? లేక మరేదైనా జరిగిందా? ఇవే ప్రశ్నలు ఎయిర్‌పోర్టు అథారిటీని వెంటాడుతున్నాయి. ఎయిర్‌పోర్టులోని సదరన్ సపోర్ట్ జోన్ సెపాంగ్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ ఫెసిలిటీ ఉంది. ఉదయం పదకొండున్నర గంటల సమయంలో అక్కడ గ్యాస్ లీకైంది. ఈ ఘటన దాదాపు 39 మంది వరకు ప్రయాణికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని చికిత్స కోసం మరో ప్రాంతానికి తరలించారు. వారంతా ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. గ్యాస్ లీక్ గురించి సమాచారం అందుకున్న సెలంగోర్ అగ్నిమాపక సిబ్బంది వెంటనే దాన్ని కంట్రోల్ చేసిందని అధికారులు చెబుతున్నమాట. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదన్నారు. అయితే విడుదలైన గ్యాస్.. మిథైల్ మెర్‌కాప్టాన్‌గా గుర్తించారు. ఈ ఘటన కారణంగా విమాన రాకపోకల విషయంలో ఎలాంటి మార్పులు ఉండవని చెప్పుకొచ్చారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# గవర్నమెంట్ బడి అభివృద్ధి మనందరి భాధ్యత 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుట శ్రీనివాస్ తాజ్ బాబ సేవలు అభినందనీయం






**-మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణంలో ప్రకాష్ నగర్ గవర్నమెంట్ స్కూల్ లో తాజ్ బాబ సైకిల్ స్టోర్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో విద్యార్థులకూ స్కూల్ బ్యాగ్ అందించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, టౌన్ ప్రేసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వృత్తిరీత్యా సైకిల్ స్టోర్ నడుపుకుంటూ తనవంతుగా సమాజసేవలో పాల్గొంటున్న తాజ్ బాబ తన మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో విద్యార్థులకి బ్యాగ్స్ అందించటం అభినందనీయం అవుటశ్రీనివాస్ మరియు తాజ్ బాబ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు తమ గ్రామంలో ఉండే గవర్నమెంట్ బడుల అభివృద్ధి లో భాగసామ్యులుగా కావలని పిలుపునిచ్చారు9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అవుట శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు గవర్నమెంట్ బడిలో చదవాలి అంటే ఇబ్బంది పడుతున్నారుకనీస సౌకర్యాలు ఉండవు అనే అపోహాలో ఉంటారుకాని గవర్నమెంట్ బడి అంటే మనది మనకోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కార్పొరేటర్ స్కూల్ కి ధీటుగా ఉన్నాయని గుర్తించి విద్యార్థులు గర్వపడాలని అన్నారునేటి బాలలే రేపటి పౌరులు చదువుతో పాటు విద్యార్థి దశనుంచే సమాజసేవలో పాల్గొంటూ నిస్సహాయులకు నిరాశ్రయులైన వారికి అండగా నిలవాలని అన్నారు తాజ్ బాబ సైకిల్ స్టోర్ ప్రోపైటర్ తాజ్ బాబ మాట్లాడుతూ నేటిసమాజంలోఅందరూ తప్పకుండా సమాజసేవలో పాల్గొంటూ తమవంతు సేవలు అందించాలని మన ప్రియతమ శాసనసభ్యులు బి.ఎల్ ఆర్ బ్రదర్స్ పేరిట. చేస్తూన్న సేవలు అందరికి తెలిసిందేవారి మార్గంలోనే నావంతు ఊడతాభక్తిగా ఈరోజు ప్రకాష్ నగర్ లో గవర్నమెంట్ స్కూల్ లో విద్యార్థులకూ బ్యాగ్ అందించటం నా భాధ్యత అన్నారు ఈ కార్యక్రమం లోప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 85 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లో అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్ రెడ్డి, యంఈఓ బాలాజీ నాయక్, తాజ్ బాబా సైకిల్ షాప్ యజమాని తాజ్ బాబా, జారిన, అవుట ధనలక్ష్మి ,మిట్టపల్లి భాస్కర్ . వల్లమల్ల రవికుమార్, సురేష్ ,ప్రవీణ్, ఇటికాల సత్యనారాయణ, వానరాశి వేణు పాస్టర్ ఆనంద్ అవుట రాములు, ఎనిమిదో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చక్రి నాయక్, అవుట లక్ష్మణ్, కోల నాగరాజు, విజయ్. అక్బర్, రాము, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులో నిరుద్యోగం గర్జనకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

**-మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలో తిరుమలగిరి అశోక్ అరెస్ట్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నేడు హైదరాబాదులో నిరుద్యోగ గర్జన మహా ధర్నాకు నిరుద్యోగ జేఏసీ పిలుపునివ్వడంతో మద్దతుగా తెలంగాణలో ఉన్నటువంటి ప్రజా సంఘాల మద్దతు పలకడంతో. మిర్యాలగూడలో ఉన్నటువంటి బీసీ నాయకులను మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోవడంతో నిరుద్యోగులంతా ఉమ్మడిగా జేఏసీ ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడం జరిగింది గత ప్రభుత్వం ఓటమికి ఉద్యోగాలు ఇవ్వకపోవడం కూడా ఒక కారణం అనే విషయాన్ని నేటి ప్రభుత్వం మర్చిపోకూడదు రాష్ట్రంలో రోజురోజుకీ నిరుద్యోగ యువత పెరిగిపోతుండడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు గత ప్రభుత్వం నుండి ఇప్పటికి ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడా మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి యువతకు 30 సంవత్సరాలు దాటినప్పటి కూడా ఉద్యోగం రాకపోవడంతో యువత పెళ్లిళ్లు కూడా చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగ నోటిఫికేషన్ ,జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని ఆయన అన్నారు .. బీసీ నాయకులు ఉపేందర్, గంగాధర్, హరి, నవీన్, మహేష్ తదితరులను అదుపులోకి తీసుకోవడం జరిగింది

# నాయి బ్రాహ్మణ కుటుంబాలకు అండగా నాయి యువసేన ఫౌండేషన్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుడు దోమలపల్లి ఎల్లయ్య గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి అయ్యి కుల వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఎల్లయ్యకు ప్రస్తుతం కుల వృత్తి చేయలేని స్థితిలో ఉన్నందున విషయం తెలుసుకున్న నాయి యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వారి నివాసం అభంగాపురం కు వెళ్లి 50 కేజీల బియ్యం మరియు వారానికి సరిపడా కూరగాయలను,నిత్య అవసరకులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.అనంతరం నాయి యువసేన ఫౌండేషన్ వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉంటే సాధించలేనిది ఏమీ ఉండదని, కలిసి ఉంటేనే కలదు సుఖం అని వారు అన్నారు.ఆపదలో ఉన్న వారిని తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో మా నాయి యువసేన ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,సత్య,ఉపేందర్, నగేష్,వెంకట్,నరేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వాన దేవుడిని తలుచుకుంటూ బతుకమ్మ ఆడిన మహిళలు



**తరంగాలు ,ఆత్మకూరు (ఎం)జూలై 05 :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వపల్లి గ్రామంలో శుక్రవారం రోజు మహిళలు అందరూ కలిసి గ్రామ నడిబొడ్డున బిందేలతో చేరి ఆ బిందేలకు కుంకుమ, పసుపు బొట్లు పెట్టి బిందేకు అలంకరణ చేసి వేపాకులతో దండను కట్టి బిందేకు తోరణంగా చుట్టి వానలు పడటం లేదని వానదేవునీ కోసం బిందేలనిండుగా నీరు నింపి బతుకమ్మ ఆడిన గ్రామ మహిళలు. అనంతరం గ్రామ దేవతలకు బిందెలతో నీరు పోసినారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అందరూ పాల్గొని బ్రతుకమ్మ ఆడారు.

# రిలయన్స్,జియో,ఎయిర్టెల్, తారీఫ్ పెంపుదలతో సామాన్యల నడ్డి విరగనుంది

**-బిఎస్ఎన్ఎల్ సేవలను 4జి,5జి కి పెంచాలి**
**-తెలంగాణ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

రిలయన్స్ జియో, ఎయిర్టెల్ కంపెనీలు తమ బారఫ్ పెంపుదలతో సామాన్య ప్రజల నడ్డి విరగనున్నది. -కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పెంచిన ధరలను తగ్గిందాలి బిఎస్ఎన్ఎల్ తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఎంప్లాయిస్ యూనియన్ మాట్లాడుతూ...సామాన్య ప్రజల కోసం తక్కువ ధరలతో చౌకగా ఉండేలా బిఎస్ఎన్ఎల్ సంస్థ కు 4 5జి సేవలను వెంటనే ప్రారంభించేలా చూడాలని కోరుతున్నామన్నారు.ప్రముఖ ప్రైవేట్ టెలికాం కంపెనీలు అయిన రిలయన్స్ జియో, ఎయిర్టెల్ రెండూ తమ టారిఫ్లను భారీగా పెంచాయి. రిలయన్స్ జియో తన టారిఫ్ను 12% నుండి 25%కి పెంచగా, ఎయిర్టెల్ తన టారిఫ్ మే 11% నుండి 21%కి పెంచింది. మీడియా నివేదికల ప్రకారం, ఈ టారిఫ్ పంపుల ద్వారా, ఈ కంపెనీల మేనేజ్మెంట్స్ రూ.20,000 కోట్ల అదనంగా లాభం పొందుతాయి. ఈ చార్జీలు పెంపుదల సామాన్య ప్రజలను తీవ్రంగా దెబ్బతీస్తుందనడంలో సందేహం లేదు.

ప్రైవేట్ కంపెనీలు తమ టారిఫను ఇంత భారీగా పెంచడానికి వారికి తమ లాభాపేక్ష తప్ప ఎటువంటి కారణం ఉండదు - ప్రజల సంక్షేమము వారికి అవసరమే లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రిలయన్స్ జియో రూ.20,607 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా, అదే సమయంలో ఎయిర్టెల్ రూ.7.467 కోట్ల నికర లాభాన్ని ఆర్జించడం గమనార్హం. అందువల్ల, సామాన్య ప్రజల నడ్డి విరగదిసి ఇటువంటి భారీ టారిఫ్ పెంపు పూర్తిగా అసంబద్ధంమైనది.టెలికాం రంగంలో బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థ ప్రవేశించిన తరువాతనే కమ్యూనికేషన్ ధరలు ప్రజలందరికి అందుబాటులోకి వచ్చినాయి. గతంలో బిఎస్ఎన్ఎల్ నుండి పోటీకారణంగా, ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ టారిఫ్ లను పెంచకుండా తక్కువ ధరలకే ఇవ్వవలసి వచ్చినాయి. అయితే, ఇప్పుడు సీన్ మారిపోయింది. ఆ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చేందుకు బిఎస్ఎన్ఎల్ కంపెనీకి గత 8 సంవత్సరముల నుండి 4జి / 5జి సర్వీస్ లు ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డుకొన్నది. అందుకే, 2019 సంవత్సరములో 80,000 మంది బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను విఆర్ఎస్ పేరు మీద తీసివేసిం.4G,5G సేవలను ఇప్పటి వరకు ప్రారంభించలేకపోయింది. ప్రైవేట్ కంపెనీల ప్రయోజనాల కోసం బిఎస్ఎన్ఎల్ కి 4జి / 5జి సర్వీసులు కలిపించకుండా ప్రభుత్వం అడుగడుగునా అనేక అడ్డంకులను సృష్టించింది. దీని ఫలితంగా ప్రైవేట్ ఆపరేటర్లతో పోటీ పడకుండా, తద్వారా వారి ఏకపక్ష టారిప్ పెంపులను అరికట్టడంలో విఫలమయింది. 4జి, 5జి సేవలు అందుబాటులో లేనందున,బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు హై స్పీడ్ డేటా సేవలను కోల్పోయారు. బిఎస్ఎన్ఎల్ ని భారీగా వదిలిపెట్టి రిలయన్స్ జియో, ఎయిర్టెల్లకు వలస వెళ్ళవలసి వచ్చింది. ఆ వలసలకు ఈ క్రింద తెలిపిన ప్రధాన కారణం.ఇప్పటికీ బిఎస్ఎన్ఎల్ దగ్గర వున్న పరికరాలను అప్గ్రేడ్ చేసి 4జి సేవలు ఇవ్వచ్చని బిఎస్ఎన్ఎల్ ఉన్నత స్థాయి ఇంజనీర్స్ చెప్పారు. కానీ, ప్రభుత్వం ఆ పరికరాలను అప్గ్రేడ్ చేయడానికి అనుమతి ఇవ్వలేదు. ఈ అప్గ్రేడేషన్ను ప్రభుత్వం అనుమతించినట్లయితే,బిఎస్ఎన్ఎల్ కనీసం 3 సంవత్సరాల క్రితమే తన 4జి సేవలను ప్రారంభించి ఉండేది. రెండవ విషయం, బిఎస్ఎన్ఎల్ తన 4జి మరియు 5జి పరికరాలను కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం స్వేచ్ఛను ఇవ్వలేదు. జియో మరియు ఎయిర్టెల్ కంపెనీలు తమ 4జి మరియు 5జి పరికరాలను నోకియా, ఎరిక్సన్, సామసంగ్ మొదలైన విదేశీ బహుళజాతి కంపెనీలు నుండి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే, బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వరంగ కంపెనీ తన 4జి పరికరాలను భారతదేశంలో తయారుచేసే కంపెనీల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేసింది.కొనుగోలు చేయాలని బిఎస్ఎన్ఎల్ ని ఆదేశించింది. కానీ,టి ఏస్ సి దగ్గర నిరూపించబడిన 4జి టెక్నాలజీకి సంబందించిన పరికరాలు లేవు. టి ఏస్ సి సంస్థ యొక్క 4జి పరికరాలు ఇప్పటికీ ఇంకా పీల్డ్ స్థాయిలో ట్రయల్స్లోనే ఉన్నాయి. బిఎస్ఎన్ఎల్ 4జి నెట్ వర్క్ ఇన్ స్టాలేషన్ ను టి ఏస్ సిఎప్పుడు పూర్తి చేస్తుందో ఎవరికీ తెలియదు.మాజీ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణన్ మే. 2023లో, బిఎస్ఎన్ఎల్ తన 4జి సేవను కొన్ని వారాల్లోనే ప్రారంభిస్తుందని, నవంబర్ / డిసెంబర్ నాటికి 5జి సేవగా అప్గ్రేడ్ చేయబడుతుందని ప్రకటించారు (ఎకనామిక్ టైమ్స్ తేది 24 మే, 2023), అయితే, ఇప్పటికీ బిఎస్ఎన్ఎల్ తన 4జి సేవలను ప్రారంభించలేకపోయింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, మా యూనియన్ బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు 4జి సేవలను అందించడానికి వొడాఫోన్,ఐడియా,యొక్క నెట్వర్కు ఉపయోగించడానికి తాత్కాలికంగా అనుమతించబడాలని మా యూనియన్ డిమాండ్ చేసింది.వొడాఫోన్,ఐడియాలో అతిపెద్ద వాటాదారుగా ఉన్న భారత ప్రభుత్వం, మా సూచనను పట్టించుకోలేదు. పైన తెలిపిన విషయాల మీద మూడవసారి మోడీ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో కొత్త కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ దేశంలో నున్న 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాల కొరకు బిఎస్ఎన్ఎల్ కంపెనీ ఉండాలిసిన అవసరం చాలా వున్నది. తక్షణమే బిఎస్ఎన్ఎల్ కంపెనీ కి 4జి/5జి సర్వీసులు అందుబాటలోనికి రావాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలి. ప్రైవేట్ కంపెనీలు అయిన జియో/ ఎయిర్టెల్ సంస్థలు అధిక టారిప్ బారి నుండి ఈ దేశ ప్రజలను కాపాడడానికి బి ఏస్ ఎన్ ఎల్ ప్రభుత్వరంగ సంస్థకి 4జి/5జి సర్వీసులను తక్షణమే కలిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ వి.నాగేశ్వరరావు, స్టేట్ సెక్రటరీ జి.సాంబశివరావు, తెలంగాణ స్టేట్ వైస్ సెక్రటరీ ఎన్.తిరుమలా చార్యులు, ఏడిఎస్ వి.సునీల్ పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య మంత్రి పదవి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మసీదు దగ్గర ముస్లిం యువకులు పెద్దలు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి రావాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలలో స్థానిక పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఇజాజ్ శుక్రవారం రోజున ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాని కోరారు. బీసీలు మైనార్టీలు మాలో ఒకరైన బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావడంతో మా నియోజకవర్గం అభివృద్ధికి నోచుకుంటుందని అన్ని కులాల వారు బీర్ల ఐలయ్యతో ఉన్నారని తమ తమ దేవుళ్ళతో ప్రార్థనలు నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ ప్రార్థనలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఎండీ జైనుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి గౌస్, రఫీ, అబ్బాస్, యాకూబ్, ఆలేరు మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పదవికే వన్నే తెచ్చిన సాధారణ గృహిణి

-తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామానికి చెందిన ఒక్క సాధారణ గృహిణిగా రాజకీయాలలోకి ఎంపీటీసీగా ప్రవేశించారు. ప్రవేశించిన అనతికాలంలోనే ఎంపీపీ పదవి వరించింది. ఎంపీపీగా పదవిని అలంకరించి ఆ పదవికే వన్నేతీసుకోచ్చారు. తమరు ఎక్కడ తలవంచకుండా స్వపక్షం ప్రతిపక్షం అనే తేడాలు తలేత్తకుండా ప్రజల మధ్య ఉంటు ప్రజాసమస్యలు పరిష్కారం చేస్తూనే అనతికాలంలోనే యాదాద్రి భువనగిరి జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడంలో సఫలమయినట్లే ప్రజలకు కష్టం సుఖాలలోను మన పర అనే భేదం లేకుండా అందరినీ కలుపుకొని ప్రజలకు అందుబాటులో ఉంటు అండగానీలిచారు. పదవీ కాలం శాశ్వతం కాదని ప్రజలకు అందుబాటులో ఉంటూనే సేవలు అందిస్తారనీ అందించాలనీ ఆకాంక్షిస్తూ కొరటికల్ గ్రామ పంచాయతీ ప్రజలు మరియు మండల కాంగ్రెసు పార్టీ ఆత్మకూరు(ఎం) కోరుతున్నారు.

# బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు

## కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన బీజేవైఎం కార్యకర్తలు అరెస్ట్




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్నా ఆత్మకూరు(ఎం) మండల బీజేవైఎం నాయకులని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఆత్మకూరు(ఎం)మండల బీజేవైఎం అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించని ఈ చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 7 నెలలు పూర్తవుతుంది. మేము అధికారంలోనికి వచ్చిన 100 రోజులలోనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను ఇలా హింసించడం చాలా బాధాకరం. ఈ చేతగాని ప్రభుత్వం కొనసాగడానికి అర్హత లేదు. ఈ ప్రభుత్వం మీద కొట్లాడడానికి బీజేవైఎం నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం మండల నాయకులు ప్రకార్డులను పట్టుకుని పోలీస్ స్టేషన్లో నిరసనలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, మండల అధికార ప్రతినిధి సూర్య ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ బండారి సాయికుమార్ ,సెక్రెటరీ వనం మధు,తదితరులు ఉన్నారు.

# సమయపాలన పాటించని మద్యం షాప్ లు






**-వైన్స్ బంద్ అయిన సరే మద్యం బాబులకు అడ్డాగా పర్మిట్ రూం**

**-పర్మిట్ రూంకి తెల్లవారే దాక పర్మిషన్ లు ఉన్నాయా ?**

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో గురువారం రోజు రాత్రి 10: 25 నిమిషాలు అయినా కూడా ( శ్రీ దుర్గా) వైన్స్ బంద్ చేసిన తరువాత కూడా దర్జాగా పర్మిట్ రూమ్ లో సిట్టింగ్ పెడుతు మందు బాబులకు మద్యం సేవించడానికీ ప్రోత్సహిస్తున్నారు. నిజానికి వైన్స్ బంధ్ చేయగానే పర్మిట్ రూం కూడా బంద్ చేయాల్సి ఉండగా శ్రీ దుర్గా వైన్స్ నిర్వాహకులు మాత్రం ఎవరికీ చెప్పిన ఏం కాదు మమల్ని ఏ అదికారులు ఏం చేయలేరు అనుకుంటున్నారు ఏమో ఇలా సమయం పాలన లేకుండా మద్యం అమ్మకాలకు ప్రోత్సహిస్తున్నారు.లేదా వైన్స్ కి 10 గంటల వరకు పర్మిట్ రూం లకు తెల్లవారే దాక పర్మిషన్ లు ఉన్నాయా అంటూ పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ,అధి అలా ఉండగా వైన్స్ రాయిగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై ఉండడంతో అతిగా మద్యం సేవించిన తర్వాత వారు రోడ్డుపై రాత్రి పూట వాహనాలపై వెళ్లేటపుడు ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా సమయ పాలన పాటిస్తూ వైన్స్ బంద్ చేయగానే పర్మిట్ రూం కూడా బంద్ చెసే విధంగా ఎవరూ కూడా సమయం దాటకా పర్మిట్ రూంలో మద్యం సేవించకుండా అబ్కారీ శాఖ అధికారులు చర్యలూ తీసుకోవాలని అలాగే నిబంధనలు ఉల్లంగిస్తున్న శ్రీ దుర్గా వైన్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్టు ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**-బి ఏస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం కేంద్ర ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్, పేషంట్ కేర్ టేకర్స్, సూపర్వైజర్లు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని, విధులను బహిష్కరించి ఆసుపత్రి ప్రాంగణంలో చేస్తున్న దీక్ష శిభిరానికి సంఘీభావంగా బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ హాజరైంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహూ, జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 259 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు నెలల వేతనం 1,61,00,000/- కోటి అరవై లక్షల రూపాయలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ లో గత నాలుగు నెలల నుండి వేతనాలు అందక వారు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల సవతి ప్రేమ చూపుతుందన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిత్యం జిల్లా ఆసుపత్రిలో రోగులకు సేవలందిస్తున్నటువంటి కాంటాక్ట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. మాది ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అధికారిక ముద్రలు మార్చుకోవడానికి, తెలంగాణ బోర్డులు మార్చుకోవడానికి 2500 కోట్లు ఖర్చు పెట్టగలరు కానీ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని అన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల్లో అత్యధిక శాతం ఎస్సీ ఎస్టీ, బీ.సీ. సామాజిక వర్గాలే ఉన్నాయని, ఆర్థికంగా అనేక రకాలుగా వారు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని అన్నారు. వేతనాలు చెల్లించని పక్షంలో కాంట్రాక్టు ఉద్యోగుల పక్షాన ఎంతటి పోరాటానికైనా బహుజన్ సమాజ్ పార్టీ వెనుకాడబోదని అన్నారు. వారు చేసే న్యాయపోరాటానికి బహుజన సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

**న్యాయవాదుల రిలే నిరాహార దీక్షకు బి. ఎస్. పి. మద్దతు :**
3 క్రిమినల్ నల్ల చట్టాలను సవరించాలని న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బి. ఎస్. పి. ఖమ్మం జిల్లా కమిటీ హాజరై సంపూర్ణ మద్దతు తెలియజేసింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులైన రంజన్ గగోయ్, చలమేశ్వర్ గార్లు గతంలో సుప్రీంకోర్టు ముందు ప్రెస్ మీట్ పెట్టి చెప్పిందే నిజమైందని, భారతదేశ రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ప్రజలే రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారని ఈ రోజు అదే జరుగుతోందని, రాజ్యాంగాన్ని రద్దు చేయడమే లక్ష్యంగా అధికార బి.జె.పి. ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. భారత న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసి, రాజ్యాంగ స్థానంలో మనుస్మృతిని ప్రవేశపెట్టడానికి బి.జె.పి ప్రభుత్వం కుట్ర చేసిందని అన్నారు. నూతన చట్టాల వల్ల సామాన్య ప్రజానీకానికి న్యాయం దక్కదన్నారు. ఈ చట్టాలు కేవలం అధికార పార్టీకి మాత్రమే ఉపయోగకరమైనవిగా ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని, పోలీసు వ్యవస్థను వాడుకొని అక్రమ కేసులు బనాయించడమే లక్ష్యంగా ఈ చట్టాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రజలకు న్యాయం జరగడం కోసం న్యాయవాదులే నిరాహార దీక్షలకు దిగడం అభినందనీయం అన్నారు. భారత రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థలను కాపాడుకోవడం కోసం చేసే ఏ పోరాటాలకైనా బహుజన సమాజ్ పార్టీ మద్దతుగా నిలబడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా కార్యదర్శి బి. ఉపేందర్, మట్టే నాగేశ్వరరావు, పుల్లూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నల్లమెకల శాంతమ్మ కుటుంబ సభ్యులు పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మండలం బాదలపురం గ్రామానికి చెందిన నల్లమెకల శాంతమ్మ వయస్సు- 68 సంవత్సరాలు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం ఊదయాన్నే తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసకున్న మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి లు శాంతమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఓదార్చారు. వారి వెంట మాజీ ఎయంసి ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆలగడప పిఎసిస్ ఛైర్మన్



వెలిశెట్టి రామకృష్ణ, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పంతంగి శోభారాణి సైదులు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ,రాము, నల్లమెకల వెంకులు, చిన్న మధార్,బద్రి, సురేందర్,లక్ష్మీనారాయణ, భిక్షం,ఆంజనేయులు , శారద మేడమ్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయ ఆకస్మిక తనిఖీ


**-పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో ముచ్చట**
**-ఓటమి విజయానికి నాంది: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆకస్మిక తనిఖీ చేశారు.పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో ముచ్చటి౦చారు. ఓటమి విజయానికి నాంది కావాలని, ఓటమికి నిరుత్సాహ పడొద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకుల మధ్య కూర్చొని, సమస్యలు సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో మమేకమై పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. గ్రంథాలయ అవరణను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్లు, త్రాగునీటి సమస్య ఉన్నట్లు తెలుపగా, పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాన్ని నిర్వహణ బాధ్యతలు, యువతీ, యువకులు ఒక జట్టుగా ఏర్పడి చేపట్టాలని, గ్రంథాలయ తాళంచెవులు తీసుకొని, తెరవడం, మూయడం బాధ్యత మీలో ఒకరికి వంతుల వారిగా అప్పగించాలని అన్నారు. కావాల్సిన స్టడీ మెటీరియల్ వివరాలు సమర్పిస్తే, అందుబాటులో ఉంచడానికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా లైబ్రేరియన్ నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు ఎంపీ రఘురాం రెడ్డి రాక

**-ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మానికి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం జిల్లాకు రానున్నారు. ఢిల్లీలోని 18వ లోక్ సభలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశాక.. జూన్ 24 నుంచి కొనసాగిన తొలి విడత పార్లమెంట్ సమావేశాల్లో పూర్తిస్థాయిలో పాల్గొని శనివారం ఖమ్మానికి రానున్నారు. తన పర్యటనలో భాగంగా తొలుత ఉదయం పదకొండు గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి వెళతారు. తన భారీ విజయానికి సహకరించిన పార్టీ పెద్దలు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలపనున్నారు. అనంతరం ఉదయం 11:30గంటల నుంచి ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని బ్లూ సీ విల్లా నివాసంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి ఎంపీ రఘురా%శీ%రెడ్డిని కలవొచ్చన్నారు. పార్టీ శ్రేణులకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని ఎంపీ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అక్రమ అరెస్టు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ని అర్ధరాత్రి అక్రమఅరెస్టనుఖండిస్తున్నాంవిద్యార్థి యువజన నాయకులపై రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి సమయాన అరెస్టులుకొనసాగించడం జరిగినది.ఎలాంటి ముట్టడి, బందు పిలుపులు లేకున్నా విద్యార్థి యువజన సంఘాల నాయకులరాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి సమయాన అరెస్టులు చేయడంజరిగినది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో స్నేహ పూరితంఉన్నప్పటికీ,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులను వాళ్ల ఇంటి వద్ద నుండి అక్రమంగా అర్ధరాత్రి అరెస్టులు చేసినారు.ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎర్ర కిరణ్ మేడి దేవేందర్ లు తీవ్రంగా ఖండిస్తున్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

**-సమాజంలో బలహీనవర్గాల కోసం పోరాట చేయడమే నిజమైన నివాళి**
**-ఖమ్మం మాజీ ఎంపీ నామ**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా అమరుల త్యాగాలను మాజీ ఎంపీ నామ స్మరించుకున్నారు. కొమరయ్య పోరాటతత్వం, ఎందరో త్యాగాల స్ఫూర్తితోనే మనమంతా తెలంగాణను సాధించుకున్నామని చెప్పారు. తెలంగాణ అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా గౌరవించుకునేందుకు, భవిష్యత్తు తరాలు, అమరుల త్యాగాల చరిత్రను నిత్యం స్మరించుకునేలా హైదరాబాద్ నడి గడ్డపై దశాబ్ది ఉత్సవాల చారిత్రక సందర్భంగా తెలంగాణ అమర జ్యోతి ని నాడు కేసీఆర్ ప్రజ్వలనం చేశారని... అందులో తాను పాల్గొని స్ఫూర్తి పొందినట్టు నామ నెమరు వేసుకున్నారు. అంతే కాకుండా ఆ మహనీయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకు కృషి చేసేలా నాటి ప్రభుత్వం పాఠ్యాంశం పెట్టిందని ఈ సందర్భంగా నామ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న బలహీనవర్గాల తరపున పోరాడటమే ఇచ్చే నిజమైన నివాళి అని నామ అభిప్రాయపడ్డారు.

# కలెక్టరేట్ ముందు వికలాంగుల సమస్యలపై వి ఎచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో మెమోరాండం అందజేత**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పియస్, విహెచ్ పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వికలాంగుల మహాధర్నా విహెచ్ పియస్ జిల్లా అధ్యక్షులు ధరణి కోట నర్సింహ్మా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం అందజేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలకు,బీడీ కార్మికులకు,చేనేత కార్మికులకు,6 గ్యారంటీల్లో 4వేల రూపాయల పెన్షన్ అలాగే దివ్యాంగులకు కూడా 6000 రూపాయల పెన్షన్ అధికారంలోకి రాగానే డిసెంబర్ నుండి అమలు చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.డిసెంబర్ నెల నుండి పెంచిన పింఛన్ ఇవ్వాలని అలాగే వికలాంగులకు ఇచ్చిన హామీలు జీవోరూపంలో కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. మెమోరాండంలో 1) వికలాంగులకు ఇస్తున్న పెన్షన్ 4016 లను 6000 పెంచాలని,2) వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు. బీడీ కార్మికులకు చేనేత కార్మికులకు 4000 పెన్షన్ ప్రతి నెల ఐదో తారీకు లోపల ఇవ్వాలి. 3)వికలాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలి . 4)వికలాంగుల దివ్యాంగుల హక్కు చట్టం 2016 పూర్తిస్థాయిలో అమలు చేయాలి. 5) వికలాంగుల రూస్టర్ పాయింట్ ను పదికి తగ్గించాలి. 6) వికలాంగుల సంక్షేమ శాఖను స్వతంత్ర శాఖగా ఏర్పాటు చేయాలని 2022 జీవో నెంబర్ 33 ను తక్షణమే అమలు చేయాలి . 7) స్థానిక సంస్థలో రాజకీయ రిజర్వేషన్ 5 శాతం కల్పించాలి అని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ లో ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పియస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ్మా, వి ఎచ్ పియస్ రాష్ట్ర కమిటీ సీనియర్ నాయకులు యస్ కే శభీర్, వి ఎచ్ పియస్ రాష్ట్ర కమిటీ సీనియర్ నాయకులు బర్రె శంకర్,ఎర్ర వీరన్న, జిల్లా నాయకులు జాగిల్లాపురం ఐలయ్య,మచ్చ ఉపేందర్, సింగారం రమేష్,లోడే ధనుంజయ్య, కరుణాకర్,లాలయ్య,ఇప్పల రమేష్,యూనిస్, వెంకట రమణ,కాటేపల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభించిన డాక్టర్ విజయ్ భార్గవ్,తంగళ్లపల్లి రవి



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆరోగ్య ఫిజియోథెరపీ క్లినిక్ ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ్ భార్గవ్, పీసీసీ డెలీగేట్ మెంబెర్ తంగళ్ళపల్లి రవికుమార్ కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్య ఫిజియోథెరపీ ద్వారా బ్యాక్ పెయిన్,నెక్ పెయిన్, షోల్డర్ పెయిన్, నీ పెయిన్ సంబంధించిన వైద్యం అందించబడుతుందని, దీన్ని భువనగిరి పట్టణ జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం ఆరోగ్య ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ ఎజాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాజా అజీముద్దీన్ , మొహమ్మద్ జలీల్, మొహమ్మద్ జాకీర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్సై కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా

**-8 లక్షల చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఇటీవల మరణించిన మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై జి. వెంకన్న కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- (ఎనిమిది లక్షల రూపాయల) భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు.పోలీసు కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

# నేతకాని కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-హైదరాబాద్ వేదికగా భవన్ నిర్మించాలి**
**-ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో మమేకమై జీవిస్తున్న**



**తరంగాలుకన్నాయిగూడెం**
నేతకానీల కుల సమస్యలపై నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా మంగపేట మండలం తాహసిల్దార్ గారికి నేతకాని కుల సమస్యలపై వినత పత్రం ఇవ్వడం జరిగింది మా డిమాండ్స్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో మమేకమై జీవిస్తున్న నేతకానిలకు వారితోపాటు సమాన హక్కులు కల్పించాలి నేతకాని కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి హైదరాబాద్ వేదికగా భవన్ నిర్మించాలి విద్య ఉద్యోగాలలో నేతకానిలకు తగిన ప్రాధాన్యత కల్పించాలి ఈ సమస్యలపై వినతి పత్రం ఇచ్చి తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు, ఉపాధ్యక్షులు కొండగుర్ల రాంబాబు, భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు జిమ్మిడే నాగేష్, కోశాధికారి దిగొండ శ్రీను, సంయుక్త కార్యదర్శి కావేరి నారాయణ, మండల నాయకులు దిగొండ బాబు, దుర్గం శ్రీను, గోమాస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చేగూరిభరతమ్మ ,గోపాల్ ల పదవి విరమణ వీడ్కోలు సమావేశం .



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్‌పురం–టేకులసోమారం ఎంపీటీసీ చేగూరి భారతమ్మ గోపాల్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో జరిగినవీడ్కోలు,కార్యక్రమానికి ముక్య అతిధిగా జిల్లా పార్టీ నాయకులు పనుమటి మమత నరేందర్ రెడ్డి విచ్చెసి,వారు ఈ అయిదు సంవత్సరాల కాలంలో చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు.అనంతరము వారికి శాలువా కప్పిఘనంగాసన్మానించడ జరిగింది.ఈ సందర్భంగా,పలువూరుకార్యకర్తలుశాలువాలతో వారిని సత్కరించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు చేగూరి జంగయ్య గ్రామ పార్టీ నాయకులు, యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ద

## బీజేవైఎం బిజెపి నాయకుల అరెస్ట్

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**




బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్నా వలిగొండ మండలంలో బీజేపీ, బీజేవైఎం నాయకులని అక్రమంగా అరెస్టు చేయడంజరిగింది.వలిగొండ బీజేపీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించమని కలెక్టర్ కార్యాలయం ధర్నాకు వెళ్తున్న నాయకులను ఈ చాతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తూ అధికారంలోనికి వచ్చి 7 నెలలుపూర్తవుతున్న జాబ్ క్యాలెండర్ నువిడుదల చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంనిరుద్యోగులను ఇలా మోసం చేస్తున్నారని అన్నారు.ఈ చేతగాని ప్రభుత్వంకొనసాగడానికి అర్హత లేదు ఈ ప్రభుత్వం మీద కొట్లాడడానికి బీజేపీ,బీజేవైఎం నిరంతరంపోరాడుతూనే ఉంటుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు,అరెస్ట్ అయిన బీజేపీ,బీజేవైఎం వలిగొండ మండలం నాయకులు అక్రమంగా అరెస్టు చేయడంజరిగింది,పోలీస్ స్టేషన్లో నిరసనలు,తెలుపడంజరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ,బీజేవైఎం నాయకులు కనతల అశోక్ రెడ్డి,మందుల నాగరాజు,దయ్యాల వెంకటేష్,బర్ల మల్లేశం,పాతకోట నరేష్ అవనగంటి శివ మైసొల్ల హరీష్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ఇంటర్ లో 50శాతం ఫీజు రాయితీ


**–సర్క్యులర్ జారీ చేసిన ఖమ్మం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**

జర్నలిస్ట్ పిల్లలకు ఇంటర్మీడియట్ లో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ ఇటీవల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె .రవి బాబుకు (టి యు డబ్ల్యు జే) (టిజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలోని జర్నలిస్టుల బృందం వినతి పత్రం అందజేయడం జరిగింది.దీనికి స్పందించిన డి ఐ యే యు కె. రవిబాబు ఇంటర్మీడియట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ జారీ చేశారు. సర్కులర్ కాపీని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు శుక్రవారం అందజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని (టి యు డబ్ల్యూ జే)(టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.

# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమష్టిగా సాధిద్దాం







**–జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.లి**
**–జిల్లాలో నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమన్వయంతో సాధిద్దామని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.**

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

నీతి అయోగ్ ఆస్పిరేషనల్ జిల్లా మరియు ఆస్పిరేషన్ మండలం ఆకాంక్షిత బ్లాగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుండాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ముందుగా గుండాల గ్రామ కూడలి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు మరియు అధికారులతో మన జిల్లాను ఆకాంక్షిత జిల్లా నుండి స్ఫూర్తి దాయక జిల్లాగా మార్చడానికి నా వంతు సహాయం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఐదు రకాల మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లల యొక్క బరువు కచ్చితంగా నమోదు చేయాలని, %సాావీ/పీావీ% పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఆశ మరియు ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని మొదటి త్రైమాసికంలోపు ఆరోగ్య కేంద్రంలో నమోదు చేపించాలని, మరియు పిల్లలకు అన్ని రకాల టీకాలు సరైన సమయంలో వేయించడం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అధికారులకు సూచించారు. సంఘ మహిళలు కుట్టు మిషన్ మోటారు అమర్చి స్కూల్ యూనిఫాంలో తయారు చేయడం వలన తక్కువ శ్రమతో ఎక్కువ పనిచేయవచ్చు అని సూచించారు. పిల్లలకు పుస్తకంలోని పాఠాలను, మన నిత్య జీవితంలో జరుగుతున్న అంశాలతో పోలుస్తూ బోధన చేయడం ద్వారా పిల్లలకు మరింత అవగాహన కలిగి వారు సులభతరంగా పాఠాలు నేర్చుకునేందుకు ఉపయోగపడుతుందని కలెక్టర్ సూచించారు. సంపూర్ణత అభియాన్ లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తు ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యక ర్తలు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు సమన్వయం చేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి లో ప్రభుత్వ పాఠశాలలో పోషకాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల పై ప్రభావం అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో హెల్త్ న్యూట్రిషన్, విద్య, వ్యవసాయం మొదలైన శాఖలు వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించి, తగు సూచనలు చేశారు. అనంతరం జగ్గు తండాలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందుతున్న సౌకర్యాలు మరియు పోషక ఆహార పంపిణీ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో నీటి నిల్వకు ట్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం కాంచనపల్లి క్రీడా పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. క్రీడా మైదానం మరియు కావలసిన మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, సిపిఓ శ్రీనివాసరావు, మహిళ శిశు సంక్షేమ అధికారి విజేత, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఆస్పిరేషనల్ బ్లాగ్ ఫెల్లో నవనీత్ మరియు అంగన్వాడీ టీచర్లు,కార్యకర్తలు, వైద్య శాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం లో భూ అక్రమాలు ఆపలేరా





**–భూకబ్జా , అక్రమ నిర్మాణం పై జిల్లా కలెక్టర్ కు వినతి.**
**–బాధితులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు అధికారులకు వినతి పత్రాలు.**

**తరంగాలు /ఖమ్మం టౌన్**

కొంత మంది తమ స్థలాన్ని ఆక్రమించు కోవడమే కాకుండా అక్రమంగా నిర్మాణ పనులు ప్రారంభించారని , మహిళలు అని కూడా చూడకుండా తమపై భౌతిక దాడులకు పాల్పడు తున్నారని , తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బాధితులు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ బాధితులు అందజేసిన ఫిర్యాదును అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ , ఖమ్మం నగర ఏసీపీ లకు పంపించారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి .కృష్ణారావు , మహాత్మా జ్యోతిబా పూలే సొసైటీ అధ్యక్షులు పీ . విజయకుమార్ , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ ,తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు జంగిపల్లి రవి , వీరా నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా, జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , నాయకురాలు జ్యోతి, ఉద్యమకారులు శ్రీను వాస్ నాయక్, దేవళ్ళ నాగేశ్వరరావు, బాలిన భాస్కర్, ప్రణయ్,బాధితులు చేపూ రి పద్మ , శ్రావణి , నైనిషా తదితరులు ఉన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టాలి

**–సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**





**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**

ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.పలు కేసుల వివరాలను గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే భాధితులకు సత్వర న్యాయం అందేలా సమగ్ర విచారణ చేపట్టి భాద్యతగా వ్యవహారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వర్టికల్స్ వారీగా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సుజాతనగర్ ఎస్సై జుబేదా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నారుమడి నుండి పంట అమ్మకం వరకు అధికారులు రైతులకు అండగా వుండాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో వరి నాట్లున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయంలో నారుమడి దగ్గరి నుంచి రైతులు పంట కోసి అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. నాట్లు వేయడానికి ఎంత పెట్టుబడి అవుతుంది,పంటకు రోగాలు వస్తే వాడే పురుగు మందులు, ఎరువుల లభ్యత పురుగు మందుల లభ్యత, పంట దిగుబడి,కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,ధాన్యం మిల్లులకు తరలింపు,రైతులకు జరిగే చెల్లింపు,తదితర ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని అన్నారు.నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తూ, తక్కువ పెట్టుబడితో అధిక లాభం వచ్చే విధంగా సూచనలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కొనుగోలు సమయంలో వరి ధాన్యం తరుగు గురి కాకుండా జల్లెడ పట్టి, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో కలిసి పొలంలో వెదజల్లే పద్ధతిలో వరి నాటు పద్ధతిని గమనించి, పొలంలో దిగి స్వయంగా చేపట్టారు.వ్యవసాయ క్షేత్రం ప్రక్కనే రైతులతో నేలపై కూర్చుని వ్యవసాయ పద్ధతులు, పెట్టుబడి ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆధునిక పద్ధతులు అవలంభించి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు,సలహాలు పాటించాలన్నారు.ధరణి దరఖాస్తులపై సమస్యలు అడిగి తెలుసుకుని, వారికి సమాధానాలు ఇచ్చారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వండర్ కిడ్ ను అభినందించిన పోలీస్ కమిషనర్



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
అతి పిన్న వయస్సులో చూడకుండా ప్రపంచ దేశ రాజధానులు,కరెన్సీలను ఆనర్గళంగా తెలియజేస్తున్న బాల మేధావిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం అభినందించారు. కెయూసి పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న దామెరుప్పుల దేవేందర్,స్వప్న దంపతుల కుమారుడు తేజస్వీ పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుచున్న దామెరుప్పుల అక్షిత్ అతి పిన్న వయస్సులోనే ప్రపంచ దేశాలకు సంబందించిన రాజధానులతో పాటు ఆ దేశ కరెన్సీలను చూడకుండా ధారళంగా చెప్పడంతో ఈ బాల మేధావి ప్రతిభను గుర్తించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అక్షిత్ పేరును తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారుల విభాగంలో నమోదు చేసి గుర్తింపు పత్రాన్ని జారీచేసారు. ఈ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బాల మేధావికి అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా బాల మేధావి తల్లిదండ్రులతో పాటు, ట్రైనీ రఘును అభినందిస్తూ మాట్లాడుతూ పిల్లల ప్రతిభను గుర్తించి వారికి సరైన శిక్షణ, సహకారాన్ని అందించడం ద్వారా చిన్నారులు భవిష్యత్తులో ప్రతిభావంతులుగా గుర్తించబడుతారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

# రఘుమారెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు

## – నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
మిర్యాలగూడ పట్టణం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుమారెడ్డి సోమవారం నాడు తన ఇంటి నుంచి తన ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళుతుండగా బైక్ అదుపుతప్పి కిందకు జారిపడ్డాడు దాంతో చేతికి గాయాలై చికిత్స పొంది ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు.. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తో కలిసి వారి స్వగృహం నకు వెళ్లి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం డాక్టర్లు సూచన పాటిస్తూ సమయానికి మెడిషన్స్ తీసుకొని తొందర్లోనే ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, స్థానిక కౌన్సిలర్ తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, కునాల గోపాల కృష్ణ, విజయేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పటేల్ వెంకట్ రెడ్డి , అన్నపర్తి గంగాధర్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# న్యాయవ్యవస్థ వ్యతిరేక కొత్త చట్టాల అమలు నిలిపివేయాలి




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
న్యాయవ్యవస్థ వ్యతిరేక కొత్త చట్టాల (బి ఎన్ ఎస్, బి ఎన్ ఎస్ ఎస్, బి ఎస్ ఏ) అమలు నిలిపివేయాలని శుక్రవారం రోజు ఉదయం వరంగల్, హన్మకొండ జిల్లాల బార్ అసోసియేషన్ లు ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదుల నిరసన జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ కందుకూరి రజినీకాంత్ మాట్లాడుతూ....న్యాయవ్యవస్థ వ్యతిరేక కొత్త చట్టాల (బి ఎన్ ఎస్, బి ఎన్ ఎస్ ఎస్, బి ఎస్ ఏ) అమలు నిలిపివేయాలని అన్నారు.కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ని తొలగిస్తాం


-మొగోళ్లయితే గాంధీభవన్ ను టచ్ చేయాలని సవాల్
-ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీల మీద ఉరికిస్తాం
-దాస్యం అక్రమాలు రెండు రోజులకు ఒకటి చొప్పున బయటపెడుతా
-నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక్కడి వచ్చి పీకుతాడా
-విద్యుత్ డిపార్టుమెంటు ఇంటి నెంబర్ లేనిది కరెంట్ ఎలా ఇచ్చారు





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణా సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చి ఇవాళ కొత్తగా మాటలు చెబుతూ వీరు నీతి వాక్యాలు మాట్లాడుతున్నారు.బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ భవనాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటున్నారని, మొగోళ్లయితే గాంధీభవన్ ను టచ్ చేయాలని సవాల్ విసిరారు.ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తమని హెచ్చరించారు.దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అక్రమాలు రెండు రోజులకు ఒకటి చొప్పున బయటపెడుతానని పేర్కొన్నారు.ఇక నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక్కడి వచ్చి పీకుతాడా,ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా వాళ్లకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. తాను వాళ్లలా మాటలు గాలి మాటలు మాట్లాడడం లేదని, అన్ని అధారాలు ఉన్నాయని, వాళ్లకు ఆ స్థలాన్ని కేటాయించలేదని, ప్రెస్ క్లబ్ వెనకాల ఉన్న జాగా ఇస్తే వారు మార్పు కోసం లెటర్ పెట్టారు కానీ.. కేటాయించలేదన్నారు.గత ప్రభుత్వం 28 జిల్లాల్లో ప్రతి ఒక జిల్లాకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఒక ఎకరం భూమి పార్టీ కార్యలయలకి కేటాయించాలని జి.ఓ. ఇష్యూ చేసింది.జిఓ ఇష్యూ చేసిందని మేము పార్టీ కార్యాలయం కోసం అప్లికేషన్ పెట్టాం కాని వారు మాకు ఆకనాలేడ్జ్ ఇచ్చారు తప్ప పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించలేదు. కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు మాత్రమే స్థలం కేటాయించుకున్నారు.హన్మకొండలో ప్రెస్ క్లబ్ వెనకాల ప్రభుత్వం కేటాయిస్తే ఇక్కడ వద్దు వాస్తుకు లేదని ప్రారంభోత్సవానికి ముందే వదిలేసారు.క్యాంప్ ఆఫీసు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా పెట్టి భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు.ఇంకో విచిత్రమేమేటంటే హన్మకొండలో ప్రెస్ క్లబ్ వెనకాల ప్రభుత్వం కేటాయించిన సర్వే నెంబర్ వీరు కబ్జా చేసిన ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ ఒకటే.బిఆర్ఎస్ పార్టీ నిర్మించిన పార్టీ ఆఫీస్ స్థలం పార్క్ కోసం కేటాయించిన స్థలం సుప్రీమ్ కోర్ట్ గైడ్ లైన్స్ ప్రకారం పార్క్ స్థలంలో ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదు.కాని వీళ్ల అది పార్క్ ల్యాండ్ కాదు ఓపెన్ ల్యాండ్ అంటూ పార్టీ కార్యలయాన్ని నిర్మించారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇంటి నెంబరు లేదు, విద్యుత్ డిపార్టుమెంటు ఇంటి నెంబర్ లేనిది కరెంట్ ఎలా ఇచ్చారు? ఇంతవరకు ప్రాపర్టీ టాక్స్ కట్టలేదు కరంట్ బిల్లు కట్టలేదు.అధికార దాహంతో ఏది చేసిన నడుస్తుంది చెల్లుతుందని అనుకున్నారు భూకబ్జా చేసారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు బిఆర్ఎస్ కార్యాలయానికి నోటీసులు ఇచ్చారు కదా మీరు నీతి నిజాయితి వారు అయితే పార్టీ కార్యాలయానికి కావలసిన అనుమతి పత్రాలు ఎందుకు చూపెట్టడం లేదు.అనితిక కట్టడం కాబట్టే మీరు మున్సిపల్ కార్పోరేషన్ వారు ఇచ్చిన నోటిసులకు సమాధానం చెప్పలేక పోతున్నారు.ఇక కరెంటు మీటరు లేదని,ఇంటి నెంబర్ కూడా లేదని ఇవి నిజాలు కావో లేదో వాళ్లే చెప్పాలన్నారు. వాళ్లదగ్గర ప్రూఫ్ లు ఉంటే తీసుకురావాలని సవాల్ విసిరారు.బిఆర్ఎస్ కార్యాలయం అనైతికంగా కట్టారు కాబట్టి దాన్ని ఖచ్చితంగా కూలగోడుతాం. మీరు కట్టింది నైతికంగా అయితే దమ్ముంటే చర్చకు రండి నేను వస్తా అదే మీరు కట్టిన బిఆర్ఎస్ కార్యాలయం ముందు కూర్చుంటా ? ఆ దమ్ము ధైర్యం ఉందా మీలో ఉండదు ఎందుకంటే అది కబ్జా చేసిన స్థలం.హన్మకొండ బాలసముద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ని తొలగిస్తాం అని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, పిసిసి సవ్వ్యులు నమిండ్ల శ్రీనివాస్, మాజీ సమితి ప్రెసిడెంట్ అసోడ రాజయ్య,కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయశ్రీ రజాలి, గుంటి శ్రీనివాస్,ఇనుగాల మానస రాంప్రసాద్,చీకటి శారద ఆనంద్,మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ అబుబాకర్,పుప్పాల ప్రభాకర్,తాడిశెట్టి విద్యా సాగర్, వీరగంటి రవీందర్,మాధవి రెడ్డి. అనుబంధ సంఘాల అద్యక్షులు బంక సరళ,పల్లకొండ సతీష్,గుంటి స్వప్న,నాయకులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి,రహీమున్నిస్సా బేగం, తాళ్ళపల్లి మేరీ, ఇప్ప శ్రీకాంత్,పల్లె రాహుల్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళ నగరంలో కదం తొక్కిక పోలీస్ కమిషనర్.





**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
శాంతి భద్రత ల పరిరక్షణ లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో కమిషనరేట్ పోలీసులు హనుమకొండ, వరంగల్ లోని ప్రధాన ప్రాంతాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ పెట్రోలింగ్ లో వరంగల్ పోలీస్ కమిషనర్ సైతం స్వయంగా పోలీస్ అధికారులు సిబ్బంది తో కల్సి మండిబజార్ లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గడువు లోపు వ్యాపార సంస్థలు మూసివేయాల్సిందిగా పోలీస్ అధికారులు వ్యాపారాస్తులకు సూచించారు. అలాగే రాత్రి సమయాల్లో పోకిరిలతో పాటు నేరస్తులను నియంత్రయించేందుకు గాను ఇక పై నగరంలో ముమ్మరంగా పోలీసులు పెట్రోలింగ్, వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత ఆనందరావు భార్య చింత ఎలీషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన బంక వికాస్ ఉరివేసుకొని,బంక చంద్రమ్మ అనారోగ్యంతో,సింగాపురం జోసెఫ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం మాగీ వంశీ ఇటీవల పిడుగుపాటుతో గాయపడగా అతన్ని పరామర్శించి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీరెడ్డి, వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల సీనియర్ నాయకులు శ్రీపాద సతీష్, మహేందర్, చిటూరు రాజు తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు ఎమ్మెల్యే కెఆర్‌నాగరాజు పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తొమ్మాడి కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగులగాని శ్రీనివాస్, గౌడ సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీ పందిళ్ళ కొమురయ్య అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం బాధితులను పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీరెడ్డి, వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్ , తాల్లపెల్లి యాదగిరి,మండల సీనియర్ నాయకులు శ్రీపాద సతీష్, మహేందర్, చిటూరు రాజు, మండల ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేయు ఈసీ మెంబెర్ చిర్ర రాజు గౌడ్ ను సన్మానించిన బీసీ సంఘం నాయకులు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
శుక్రవారం రోజు హన్మకొండ నయీమ్ నగర్ బీసీ సంక్షేమ సంఘం కార్యలయం లో కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమితులైన డా. చిర్ర రాజు గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛ ఇచ్చి ఘనంగా సన్మాననించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ చిర్ర రాజు గౌడ్ తెలంగాణ ఉద్యమములో, బీసీ సామాజిక ఉద్యమంలో చురుకైనా పాత్ర వహించినందుకు అతని సేవలు గుర్తించి కేయు ఈసీ మెంబెర్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మడిశెట్టి నాగరాజు పెటేల్, పెరుమాండ్ల అనిల్, కోలా ప్రతాప్, సదానందం, తాళ్లపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**-ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా**
**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దివ్యాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట (వి హెచ్ పి ఎస్) విహెచ్పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి పాల్గొని మాట్లాడారు . ఎన్నికల ముందు దివ్యాంగులకు ఆసరా పింఛన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి




ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అలాగే ఆరు గ్యారంటీల పథకంలో వికలాంగులకు పాటినిత్యం కల్పించాలని బస్సు సౌకర్యం , డబల్ బెడ్ రూమ్స్ , ఇల్లు , ఇళ్ల స్థలాలు , తెల్ల రేషన్ కార్డులు అమలులో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే బ్యాక్ లాక్ ఉద్యోగాలు ప్రతి శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పెండింగ్ లో ఉన్న ఆసరా పెన్షన్ మొత్తాన్ని ఇవ్వాలని ఎటువంటి స్యూర్టి లేకుండా సంక్షేమ రుణాలు ఇచ్చి వికలాంగుల చిరు వ్యాపారం కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలని వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు , విహెచ్పిఎస్ జిల్లా కో- ఆర్డినేటర్ తురుగంటి అంజయ్య మాదిగ , నగర అధ్యక్షులు తురుగంటి రాము మాదిగ , ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు భాకి శ్రీను మాదిగ తో కలిసి అందించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాలకీడు సీతారాములు , జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాత , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూలక్ష్మి , జిల్లా అధికార ప్రతినిధి గుడిబండ్ల సురేష్ , జిల్లా ఉపాధ్యక్షులు ఇనప ఉపేందర్,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీను,ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు మాగంటి శివకుమార్,జిల్లా నాయకులు తురుగంటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన





**- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**
**-ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తా, చెదారం లేకుండా చూసుకోవాలి**
**-5 కొత్త దయాలసిస్ మిషనరీ మంజూరు**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ సందర్శించారు.ఈ సందర్భంగా దయాలసిస్ హాల్ నీ పర్శిలించి పేసెంట్స్ విన్నపంతో హాల్ లో సరిపడా దయాలసిస్ మిషినరీ లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న 5 మిషినరితో పాటు మరో కొత్త 5 దయాబెటిస్ మిషనరీ మంజూరు చేశారు.అదేవిధంగా దయాలసిస్ హాల్ పైన ఉండడంతో పేషెంట్లు ఇబ్బంది పడుతున్నారని త్వరలోనే గ్రౌండ్ ఫ్లోర్ హాల్ లోకి షిఫ్ట్ చేయాలని కొత్త మిషనరీ తో కలిపి 10 మిషిన్స్ కింద హాల్ లో ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతరం హాస్పిటల్ లోని జనరల్ వార్డ్, గర్భిణీ స్త్రీల వార్డ్ లను సందర్శించి అక్కడి సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్పిటల్ ఆవరణను పరిశీలించి వాహనాల పార్కింగ్, పేసెంట్స్ తో వచ్చిన విసిటర్స్ విశ్రాంతి తీసుకునే విధంగా చెట్లని,సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేయాలని అలాగే పరిసరాలలో ఎటువంటి చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని .. కార్పొరేట్ హాస్పిటల్స్ లో కంటే మన ఏరియా ఆసుపత్రికి వచ్చేలా వసతులు పరిసరాలు ఉండాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆటో కారు ఢీకొని ముగ్గురు మృతి.









**-మరో ముగ్గురికి తీవ్ర గాయాలు**
**-మహబూబాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం..**

**తరంగాలు న్యూస్ దంతాలపల్లి...**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రం సమీపంలోని ఖమ్మం -వరంగల్ ప్రధాన రహదారి చారి తండా స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం వైపు నుంచి వస్తున్న కారు తొర్రూర్ వైపు నుంచి వెళ్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఆటో నుజ్జు నుజ్జు అవడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారు తొర్రూరు మండలం లోని వెలికట్టే గ్రామానికి చెందిన బందు మల్లేశం అనే ఆటోలో అక్కడికక్కడే ఆటో డ్రైవర్ మృతి చెందాడు. బిరిశేటిగూడెం గ్రామానికి చెందిన వారు ఒకే కుటుంబానికి చెందిన వారు ముగ్గురు ఉన్నారు అందులో ఒక్కరు మరణించడం జరిగింది.లిపగిళ్ళ కొమురయ్య ఐలయ్య 40 అతని భార్య మంజుల మరియు కుమార్తె అంజలి అక్కినపల్లి అంజయ్య S/O యాకయ్య (అమనగల్ )భూక్య నరేష్ (వాల్య







తండా) చెందిన వారుగా గుర్తించడం జరిగినది. ఇట్టి సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ రాంనాద్ కేకన్



# హుస్నాబాద్ ను పర్యాటక కేంద్రంగా తయారు చేస్తాం






-హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతా..
-విద్యా, వైద్యం, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం
-పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక కృషి..
-గిరిజనుల సంక్షేమానికిప్రత్యేక చర్యలు..
-ఇక్కడి నుంచి చేపలు,గొర్లు హైదరాబాద్ కు ఎగుమతి చేసేలా చర్యలు..
-ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి
-ప్రభుత్వ భూముల ల్యాండ్ బ్యాంకు రూపొందించాలి..
-ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి
-రోడ్లు తాగునీరు ఇరిగేషన్ తో పాటు వివిధ అంశాలపై రూట్ మ్యాప్ తయారు చేయండి..
-ఏది అవసరమో ప్రతిపాదనలు తయారు చేయండి..
-నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటా..
-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తరంగాలు హన్మకొండ/ హుస్నాబాద్ ప్రతినిధి**

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశంలో కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు హాజరు ఐదు గంటల పాటు సుదీర్ఘంగా చర్చ తెలంగాణ రాష్ట్రంలోనే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు మిక్కిలినేని మను చౌదరి, పమేలా సత్పతి, ప్రావీణ్యతో పాటు అదనపు కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మిషన్ భగీరథ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి పంచాయత్ రాజ్, గిరిజన సంక్షేమం, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయం, విద్యుత్తు, డిఆర్డిఏ తో పాటు పలు శాఖలపై మంత్రి సుదీర్ఘంగా ఐదు గంటల పాటు చర్చించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ సర్పంచులు ఎంపీటీసీలు,ఎంపీపీలు, జడ్పిటిసిల పదవీకాలం పూర్తయినందున అధికారులే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న చేనేత, వ్యవసాయ ఆధారిత రంగాలతో పాటు పలు పథకాలను రైతులు పేద వర్గాలకు అందేలా చొరవ చూపాలని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో రోడ్ల పరిస్థితి తాగునీటి వ్యవస్థ, ఇరిగేషన్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులంతా ఒక రూట్ మ్యాప్ తయారుచేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గిరిజనులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కుటీర పరిశ్రమల కల్పనకు కృషి చేస్తానని వెల్లడిం చారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలను సేకరించి ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ తో పాటు ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు అధికారులు రూపొందించాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. ఆన్ గోయింగ్ వర్క్స్ కు సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. గౌరవెల్లి, దేవాదుల, ఎస్సారె-స్పీ మిడ్ మానేర్ ప్రాజెక్టుల ద్వారా హుస్నాబాద్ రైతాంగానికి సాగునీరు అందేలా ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. సాగునీటికి రైతులు ఇబ్బందులు పడకుండా చూస్తానని తెలిపారు. నియోజకవర్గంలో విద్యా, వైద్యం వ్యవసాయము, పాడిపంట, వ్యవసాయ ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఇక్కడ పాల ఉత్పత్తి అధికంగా జరుగుతున్నదని, పశుసంపద పరిరక్షణకుఅధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు, నిరుద్యోగులు యువత స్వయం ఉపాధికి చేపలు, గొర్లు, మేకల పెంపకం తో పాటు డైరీ ఫామ్స్ ఏర్పాటుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. హుస్నాబాద్ నుంచి చేపలు మేకలు, గొర్లు హైదరాబాద్ కు ఎగుమతి చేసేలా ప్రత్యేక దృష్టి సారిస్తానని మంత్రి పేర్కొన్నారు. హుస్నాబాద్ ప్రాంతం టూరిజం స్పాట్ కు అనుకూలంగా ఉందని తెలిపారు. ఈ మేరకు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ దేవాలయం, శనిగరం ప్రాజెక్టు, మహాసముద్రం, రాయికల్ జలపాతం సర్వాయిపేట, పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హుస్నాబాద్ ను పర్యటకంగా అభివృద్ధి చేస్తే మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాలను అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అద్దె భవనాల్లో కాకుండా సొంత భవనాల్లో ఉండేలా చర్యలు తీసుకుంటానని, కలెక్టర్లు ఈ విషయంలో చొరవ చూపాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చెరువుల్లో పెద్ద ఎత్తున చేపల పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. రోడ్ల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్ అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. స్వశక్తి సంఘాల బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటానని, నియోజక వర్గంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గౌరవెల్లి, దేవాదుల ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన మేరకు ఆయకట్టుకు సాగునీరు అందించేలా సత్వరమే అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు వైద్య పరంగా సహాయం అందించేందుకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఇందుకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేశానని చెప్పారు. అధికంగా కిడ్నీలు ఫెయిల్ అయి డయాలసిస్ కి వెళు _న్నారని, దీనిపై ప్రభుత్వం ఒక సర్వే నిర్వహిస్తున్నదని దానికి పరిష్కారం మార్గం కనుక్కుంటామని తెలిపారు. విదేశీ విద్యా విధానంలో భాగంగా విదేశాలకు వెళ్లే యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ కలెక్టర్లు మిక్కిలినేని మను చౌదరి, పమేలా సత్పతి, ప్రావీణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, ప్రఫుల్ దేశాయ్, రాధిక గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి కిరణ్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి, నియోజకవర్గంలోని మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యహుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు కేంద్రాలను పర్యటకంగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంతోపాటు వివిధ ప్రాంతాలను పర్యటకంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే గౌరవెల్లి దేవాదుల ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి సాగునీటి అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖల ద్వారా పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి పున్నం ప్రభాకర్ సూచనలు మేరకు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. ల్యాండ్ బ్యాంకింగ్ ఏర్పాటు చేస్తాం..ప్రాజెక్టుల భూ సేకరణ సత్వరమే పూర్తి చేస్తాం..కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో ప్రభుత్వ భూముల వివరాలు సేకరించి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సర్వాయిపేట, రాయికల్ జలపాతం టూరిజం స్పాట్ గా మార్చేందుకు డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేస్తామని తెలిపారు. రైతు వేదికల ద్వారా రైతుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు శివశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు పెండింగ్ పనులను సత్వరమే పూర్తయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ రోడ్లకు సంబంధించిన రూట్ మ్యాప్ ను తయారు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల వివరాలతో ల్యాండ్ బ్యాంకు తయారుచేసి భూములు కబ్జా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామని పేర్కొన్నారు.

# జీకే నామ్ ఛారిటబుల్ ట్రస్ట్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి

-డి ఎల్ ఎస్ ఏ సహకారం తో సేవలు అందించనున్న ట్రస్ట్
-దివ్యాంగులు అనాథలు ఒంటరి మహిళలు వితంతువులు
-రిజిస్ట్రేషన్ చేసుకొని సేవలు పొందాలని వినతి

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి ఎస్ ఎల్ ఏ )వారి సౌజన్యం తో ఢిల్లీ కి చెందిన జీ కే నామ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు ప్రాన్ (పబ్లిక్ రిడ్రెస్సల్ అసోసియేటెడ్ నెట్ వర్క్) ప్రాజెక్ట్ లో భాగం గా శారీరక వికలాంగులు, అనాథలకు ఉచితంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి ముందుకు వచ్చిన నేపథ్యంలో రూపొందించిన పోస్టర్ ను వరంగల్ జిల్లా జడ్జి కే.నిర్మలా గీతాంబ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్ పర్సన్ డా. సుప్రియ రత్నకుమార్ గౌడిపేరు మాట్లాడుతూ డి ఎల్ ఎస్ ఏ వారి సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా వరంగల్ హనుమకొండ జిల్లాల పరిధిలో శారీరక దివ్యాంగులు తల్లిదండ్రులు లేని అనాధలు ఒంటరి మహిళలు వితంతువులకు అధునాతన టెక్నాలజీ పై ఉచితం గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వీటితో పాటు ఉచితం గా వైద్య శిబిరాలు లీగల్ సర్వీసెస్ సేవలు ఉచిత విద్య తదితర సేవలు అందిస్తామని ఇట్టి సర్వీసెస్ ఆగస్టు నెల నుండి ప్రారంభించనున్నామని ఇందుకు సంబంధించి అవసరార్థులు ఈ నెల 15 నుండి సెల్ నం. 7207024416 లో సంప్రదించి సమగ్ర సమాచారం తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇతర వివరాల కోసం హన్మకొండ కోర్టు ఆవరణ లో గల డి ఎల్ ఎస్ ఏ కార్యాలయం లో సూపరిండెంట్ ను నేరు గా సంప్రదించ వచ్చునని ఈ సందర్భం గా ఆమె తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్ జనరల్ సెక్రటరీ ముదస్సిర్ అహ్మద్ ఈ సి మెంబర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ హీరోయిన్ బ్యాగ్రౌండ్ తెలిస్తే దిమ్మతిరిగిపోద్ది..



సినీ పరిశ్రమలోకి కథానాయికగా అడుగుపెట్టి అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ అందుకుంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసిన ఆ బ్యూటీ.. వైవిధ్యమైన సినిమాలకు ఎంచుకుంటూ తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ముఖ్యంగా మహిళా ప్రాధాన్యత కంటెంట్ చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇన్నాళ్లు బాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటిగా ఉన్న ఆమె ఇప్పుడు తెలుగు అడియన్స్ ముందుకు వస్తుంది. సెలబ్రెటీ ఫ్యామిలీకి చెందిన ఆ చిన్నారి.. మొదట్లో నెపోటిజం విమర్శలను ఎదుర్కొంది. కానీ రోజు రోజుకీ తన నటన, సినిమాలతో ప్రశంసలు అందుకుంటుంది. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో చాలా బిజీగా ఉంటుంది. ప్రస్తుతం ఆ హీరోయిన్ వయసు 27 ఏళ్లు. కానీ ఇప్పుడే రూ.1000 కోట్లు సంపాదించింది. తల్లిదండ్రుల ఆస్తులు కాకుండా సొంతంగానే ఎన్నో వ్యాపారాలు, బ్రాండ్ యాడ్స్, సినిమాలు చేస్తూ కోట్లకు యజమాని అయ్యింది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ జాన్వీ కపూర్. దివంగత హీరోయిన్ శ్రీదేవి పెద్ద కూతురే జాన్వీ. ధడక్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన జాన్వీ తొలి చిత్రంతోనే నటిగా మెప్పించింది. ఆ తర్వాత హిందీలో బ్యాక్ టూ బ్యాక్ మూవీస్ చేస్తూ స్టార్ డమ్ సొంతం చేసుకుంది. ఇటీవలే మిస్టర్ అండ్ మిసెస్ మహి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ కావడంతోపాటు.. జాన్వీ కపూర్ నటనపై ప్రశంసలు వచ్చాయి. ఈ చిత్రానికి అడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది.ప్రస్తుతం తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటిస్తుంది. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు కాంబోలో రాబోతున్న ఆర్సీ 16 ప్రాజెక్టులోనూ కనిపించనుంది. త్వరలోనే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ కానుంది. ఇవే కాకుండా త్వరలోనే కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. తల్లి ఒకప్పటి స్టార్ హీరోయిన్. తండ్రి హిందీ సినీ పరిశ్రమలో బడా నిర్మాత. అలాగే జాన్వీ లైఫ్ స్టైల్ కూడా చాలా లగ్జరీగానే ఉంటుంది. ప్రస్తుతం జాన్వీ తన తండ్రి బోనీ కపూర్, చెల్లెలు ఖుషీ కపూర్ తో కలిసి ముంబైలోని బాంద్రాలో నివసిస్తున్నారు. అలాగే కుబెలిస్క్ అనే భవనంలో డూప్లెక్స్ హౌస్ కొనుగోలు చేసింది. ఆ ఇల్లు ధర రూ.65 కోట్లు. అలాగే చెన్నైలో 1.5 ఎకరాల్లో ఇల్లు ఉంది. అలాగే జాన్వీ వద్ద 5 రకాల పెంపుడు కుక్కలు ఉన్నాయి. రూ.2.5 లక్షల విలువైన అమెరికన్ అకిటా కుక్క కూడా ఉంది.




# ఇంతకీ రష్మిక మందన్నా ట్రాలీ బ్యాగ్‌లో ఏముంది..

## కుబేర ఫస్ట్ లుక్ గ్లింప్స్ వైరల్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి కుబేర టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నాడు. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అనే క్యాప్షన్‌తో చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ లుక్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తుంది. తాజాగా రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ గ్లింప్స్ చేశారు. నిర్మానుష్యంగా ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్లిన రష్మిక గుంతలో పూడ్చిపెట్టిన ట్రాలీ బ్యాగ్‌ను బయటకు తీయగా.. డబ్బుతో నిండి ఉంది. ఇంతకీ రష్మిక ఆ బ్యాగ్‌ను ఎక్కడికి తీసుకెళ్లిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సోషల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న కుబేర ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే ధనుష్, నాగార్జున, రష్మిక టీం ముంబై షెడ్యూల్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. జుహూ బీచ్‌లో ధనుష్‌పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించగా.. ఈ విజువల్స్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో కూడా ధనుష్, అక్కినేని నాగార్జున మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు.

# అమెజాన్ కోసం రానా షో




ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి తెలుగులో సినిమా చేసి చాలా కాలం అయింది. 2022 లో పవన్ కళ్యాణ్ తో చేసిన 'భీమ్లా నాయక్' తరువాత వచ్చిన 'విరాట పర్వం' విడుదలైన తరువాత, రానా తెలుగు సినిమా చెయ్యలేదు. సుమారు రెండు సంవత్సరాలకి పైగా అయింది, రానా తెలుగు సినిమా వొప్పుకొని. అయితే ఇప్పుడు రానా దగ్గుబాటి తమిళ సినిమా చేస్తున్నారు. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న 'వెట్టియాన్' లో రానా విలన్ గా నటిస్తున్నాడు. దీనికి 'జై భీం' ఫేమ్ టిజె జ్ఞానవేల్ దర్శకుడు. ఈ సినిమా చిత్రీకరణ ఇంకా కొంచెం మిగిలి వుంది అని తెలిసింది. ఇదిలా ఉండగా రానా దగ్గుబాటి ఈమధ్య చాలా చిన్న సినిమాలని ప్రోత్సహిస్తున్నాడు. ఇంతకు ముందు 'పరేషాన్' అనే సినిమాని ప్రోత్సహించినట్టుగానే ఇప్పుడు '35' అనే సినిమాకి రానా ముందుండి నడిపిస్తున్నాడు. అలాగే మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్ తో ఒక సినిమా నిర్మిస్తున్నాడు రానా. ఈ సంవత్సరం ఈ సినిమా చిత్రీకరణ మొదలవుతుందని తెలుస్తోంది. ఇవి కాకుండా రానా దగ్గుబాటి అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఒక షో చేస్తున్నట్టుగా తెలిసింది. ఈ షో కి 'ది రానా కనెక్షన్' అని పిలుస్తున్నారు. ఇందులో రానా దగ్గుబాటి దక్షిణాదికి చెందిన అగ్ర నటులను ఒక దగ్గరకి చేర్చి వారితో సంభాషించనున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఇంతకు ముందు నటులతో చాలా షో లు వచ్చినా, రానా ఇది తన మార్కు వుండేటట్టుగా ఒక అద్భుతమైన కాన్సెప్ట్ తో వెళుతున్నట్టుగా తెలిసింది. ఈ షో కోసమని రామానాయుడు స్టూడియో లో ఒక సెట్ కూడా తయారవుతోంది అని వినికిడి. అలాగే కొన్ని తెలుగు సినిమాలు కూడా ఈ సంవత్సరం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇవన్నీ కాకుండా 'రానా నాయుడు' వెబ్ సిరీస్ రెండో సీజన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో తన చిన్నాన్న వెంకటేష్ తో నటిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి సీజన్ అద్భుతమైన విజయం సాధించింది.

# అసలు కథంతా ముందున్నది

## కల్కి సీక్వెల్‌పై నాగ్ అశ్విన్ వ్యాఖ్య

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నిర్మాత పలు సందర్భాల్లో దాని గురించి మాట్లాడారు. తాజాగా మొదటిసారి నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్‌పై స్పందించారు. అసలు కథ మొదలయ్యేది పార్ట్2లోనే అంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సీక్వెల్‌కు సంబంధించి నెలరోజుల షూటింగ్ చేశాం. దానిలో 20శాతం బెస్ట్‌గా వచ్చింది. ఇంకా ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. వాటిని కొత్తగా ప్రారంభించాలి. ఈ సీక్వెల్‌లో కమల్ హాసన్, ప్రభాస్ , అమితాబ్ మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలుంటాయి. అశ్వత్థామ, కర్ణుడు, యాస్కిన్‌ల మధ్య శక్తిమంతమైన ధనుస్సు కీలకం కానుందని అన్నారు. యాస్కిన్ పాత్రకు సీక్వెల్‌లో నిడివి ఎక్కువ ఉంటుందని ఇటీవల కమల్ కూడా చెప్పారు. దీంతో 'కల్కి2'పై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు వస్తోన్న ఆదరణపై నాగ్ అశ్విన్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రేక్షకులు దీన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఎంతోమంది ఆడియన్స్ ఒకసారి కంటే ఎక్కువసార్లు దీన్ని వీక్షిస్తున్నారు. సినిమా విజయం సాధించిందని చెప్పడానికి అదే సంకేతం' అంటూ ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు. జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు రూ.700కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్రబృందం తెలిపింది.






# వినూత్న కథాంశంతో . .సరిపోదా శనివారం మూవీ

శనివారం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు నాని. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. నాని ఇందులో సూర్య అనే పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. ఆ పాత్రకు సంబంధించిన రెండో లుక్‌ను గురువారం విడుదల చేశారు. శనివారాల్లో యాక్షన్ కోణంలో హింసాత్మకంగా కనిపించే సూర్య.. మిగిలిన రోజుల్లో ఎలా ఉంటాడన్నది ఈ ప్రచార చిత్రంతో చూపించారు. నాని ఆ పోస్టర్‌లో పక్కింటి కుర్రాడి తరహాలో బైక్‌పై చిరునవ్వులు చిందిస్తూ రావడం కనిపించింది. 'వినూత్నమైన కథాంశంతో రూపొందుతోన్న యాక్షన్ చిత్రమిది. దీంట్లో నాని పాత్ర రెండు కోణాల్లో కనిపిస్తుంది. ప్రస్తుతం చిత్రీకరణ ముగింపు దశలో ఉంది' అని చిత్రవర్గాలు తెలిపాయి. ఇది ఆగస్టు 29న థియేటర్లలోకి రానుంది. సంగీతం: జేక్స్ బిజోయ్, ఛాయాగ్రహణం: జి.మురళి.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com